విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 21 నవంబరు 2024 8 పేజీలు

ఫలించిన చర్చలు

- ఈఎస్ఐ ఆసుపత్రి సమస్యలపై కార్మిక సంఘాలతో ఈఎస్ఐ అధికారుల చర్చలు
- సిబ్బందిని త్వరలో భర్తీ చేస్తాం
- నిరంతరం డాక్టర్లు అందుబాటులో ఉంటారు
- జేడీ డాక్టర్ జగదీప్ గాంధీ
- మాట తప్పితే ఆందోళనకు సిద్ధం

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర- రాజమండ్రి: రాజమండ్రి ఈ ఎస్ ఐ ఆసుపత్రి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతూ సీపీఐ, రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా ఫలితంగా కార్మిక శాఖ మంత్రి సుభాష్ వెంటనే స్పందించారు. ఆయన ▶మిగతా 2లో..

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

- రైతుకు సాగు సాయం రూ.20 వేలు ఇవ్వాలి
- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్

ఏలూరులో

భీమవరంలో

విశాలాంధ్ర-ఏలూరు: కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ రబీ సీజన్ ముగిసి ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తుందని గతంలో కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని చేసిన ఎన్నికల వాగ్దానాన్ని నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 52 లక్షల మంది రైతులు ఉన్నారని, కానీ ఇటీవల ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం రూ4,500 కోట్లు మాత్రమే కేటాయించారని ఇది ఏమాత్రం సరిపోదని అన్నారు. రైతులకు కూటమి ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 వేల కోట్లు అవసరం అవుతాయని, బడ్జెట్ ను పరిశీలిస్తే కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు సాగు సాయం అందిస్తానని ఓట్లు పొంది ఎన్నికల వాగ్దానం నెరవేర్చకుండా రైతుల నెత్తిన శఠగోపం పెట్టారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం రైతులకు తక్షణం సాగు సాయం కింద రూ. 20 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనివలన 7.20 ఎకరాలకు సాగునీరు,20 లక్షల ఎకరాల స్థిరీకరణ,960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవడంతోపాటు రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. ప్రాజెక్టును 41.15 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే కేవలం రిజర్వాయర్ గా మారే ప్రమాదం ఉందని,ఏ లక్ష్యం కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నారో ఆ లక్ష్యం నెరవేరదని ఆందోళన వ్యక్తం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య,సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏలూరు ఏరియా కౌన్సిల్ సభ్యులు నాగం అచ్యుత్,తెర్లాపు శ్రీను,ఎంఏ హకీమ్,మహిళా సంఘం నాయకులు ఉప్పులూరి లక్ష్మి,భవాని, పార్టీ నాయకులు పుల్లయ్య, ▶మిగతా 2లో..

మోదీ విధానాలపై సమరశంఖం పూరించండి

- జిల్లా సదస్సులో వక్తలు
- 26న దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలని కార్మిక, రైతు సంఘాల పిలుపు

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు నవంబర్ 26వ తేదీ దేశవ్యాప్త జిల్లా కేంద్రాల్లో ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఉమ్మడి సదస్సు కచేరిపేట, టీచర్స్ హోమ్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రజా సంఘాల నాయకులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆహ్వానించగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పరెడ్డి, పప్పు ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుముడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మోర్తా రాజశేఖర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ 10 ఏళ్ల పరిపాలనా కాలంలో రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని అన్నారు.

ఉపాధి దొరక్క అసంఘటితరంగ కార్మికుల ఆత్మహత్యలు కూడా పెరిగాయని, పరిశ్రమల్లో కార్మికులు బానిసలకంటే దారుణమైన పని పరిస్థితులు ఉన్నాయని, ప్రతీరోజు ప్రమాదాలలో పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం భారత దేశ యువతను పట్టి పీడిస్తున్న దని, ఇవేమీ పట్టని ప్రధాని మోడీ తాపీగా అదాని, అంబానీల సేవలో తరిస్తూ భారత ప్రజల కష్టాలను గాలికి వదిలేసి హిందూ, ముస్లిం పేరుతో మత రాజకీయాలకు పాల్పడుతూ భ్రష్టుపట్టిస్తున్నారని విమర్శించారు. తక్షణం రైతుల పంటలకు పెట్టుబడిపై 50 శాతాన్ని కలిపి గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు, నష్టపరిహారాలు ఇవ్వాలని, ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు కూలి 600 ▶మిగతా 2లో..

పేదల సంక్షేమమే ఎర్రజెండా ధ్యేయం

- సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటం
- పోలవరం నిర్వాసితులను జలసమాధి చేస్తారా!
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - కుక్కునూరు: పేదల సంక్షేమమే ఎర్రజెండా ధ్యేయమని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాడేది సీపీఐ మాత్రమేనని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. కుక్కునూరు మండల కేంద్రంలో చర్చి హాస్టల్ ఆవరణలో బుధవారం మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి రమణయ్య అధ్యక్షతన సీపీఐ కుక్కునూరు మండల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ పేద బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందని వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు.సీపీఐ భూపోరాటాల ఫలితంగా పేదలకు లక్షల ఎకరాల భూమి దక్కిందని పేర్కొన్నారు. బూటకపు వాగ్దానాలు చేసే ప్రభుత్వాలకు అధికారం కట్టబెట్టవద్దని, హామీలను నెరవేర్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గిరిజన గ్రామాల్లో వైద్య,విద్య సేవలను విస్తృతం చేసి క్షేత్ర స్థాయిలో మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిర్వాసితులను జలసమాధి చేస్తారా?

కల్లబొల్లి మాటలతో సూపర్ సిక్స్ పథకాలే అజెండాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను నీళ్లల్లో జలసమాధి చేస్తారా అని కృష్ణచైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం వచ్చిన ఫలాలను నిర్వాసితులకు ఇవ్వకుండా రాష్ట్రం ▶మిగతా 2లో..

విద్యతోనే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: బాలకార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.స్థానిక కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో బుధవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో ఏలూరు జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా నిలపాలని జిల్లా టాస్క్ ఫోర్సు అధికారులకు సూచించారు. బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలంటే విద్యతోనే సాధ్యమని ఆ దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. గత నెల 21వ తేదీ నుంచి ఈనెల 20వ తేదీ వరకు బాల,కౌమార కార్మికులను గుర్తించుట, పునరావాసం కల్పించేందుకు ప్రత్యేక తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా 3 కేసులను కూడా నమోదు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖఅధికారి వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, కర్మాగారములశాఖ ఇనస్పెక్టర్ శ్రీనివాస్,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి ప్రియ,చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు , స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పుస్తకపఠనంతో విజ్ఞానం పెంపు

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గ్రంథాలయ పాలకులు ఆర్.కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత ఎంత పెరిగినా ఎన్ని కంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయాల ప్రాముఖ్యత ఎప్పటికి తగ్గించ లేవు అన్నారు. పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం అభివృద్ధి చెందుతుంది అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొర్రంపాలెం ప్రాథ మిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఏ ఆంజనేయులు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.కుటుంబరావు, ఎన్. ఏసుబాబు, కె.రాజు, విజన్ యుపి స్కూల్ కరస్పాండెంట్ పురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఆవశ్యకత అందరికీ తెలియాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : మరుగుదొడ్ల ఆవశ్యకత నేటి తరంతో పాటు పాత తరం వారికి కూడా తెలియజేసే విధంగా అందరూ అవగాహన కల్పించాలని సర్పంచ్ పోతుల అన్నారం అన్నారు. బుధవారం పెద తాడేపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు మరుగుదొడ్ల వినియోగంపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సోమేశ్వరరావు,ఏ ఈ రాజా శ్రీనివాస్ వివరించారు. అనంతరం మరుగుదొడ్ల వినియోగం చేసిన తరువాత చేతుల శుభ్రం చేసుకునే విధానాన్ని ఎంఆర్పి ఎం. రవికిరణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ లాల్ బిబి మాట్లాడుతూ విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగంపై కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో పాటు వాటి వల్ల ఉపయోగాలను కూడా వివరించా లన్నారు. విద్యార్థులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాయంత్రం భోజనం చేసేముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తల్లాప్రగడ రవిచంద్ర , జేవీబిసి రఘు, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్, ఉపాధ్యాయ, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి ఎన్నికలను సక్రమంగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: సాగునీటి ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు, సిబ్బందికి బుధవారం లింగపాలెం మండల పరిషత్ కార్యాల యంలో ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.

మండలంలో 18 మైనర్ ఇరిగేషన్ చెరువుల నీటి సంఘాలకు,రెండు మీడియం ఇరిగేషన్ నీటి సంఘాలకు ఎన్నికల్లో జరుగుతున్నట్లు తహసీల్దార్ నజీమ్ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం దాదాపు250మంది సిబ్బందిని నియమించినట్లు ఈయన తెలిపారు. ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తహసీల్దార్ పేర్కొన్నారు. సమా వేశంలో నీటి సంఘ ఎన్నికల మాస్టర్ ట్రైనర్ సతీష్ ఎన్నికల నియమావళిపై సూచ నలు చేశారు. ఎంపీడీవో వాణి, పంచాయతీ విస్తరణ అధికారి రత్న కుమార్, ఇరిగేషన్ శాఖ ఏఈ నాగరాజు ఉపతహసీల్దార్ ప్రసాద్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది

అమ్మదుల్లా ఖాన్ మొహమ్మద్ S/o.
మొహమ్మద్ లీయకుత్ అలీ ఖాన్, డోర్‌నెం: 18-5-7రు, పెద్ద మసీదు వద్ద, భీమవరం పట్టణం, భీమవరం మండలం, పిన్ : 534201, పశ్చిమగోదావరి జిల్లా, నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. E0531765 ను ది.12.11.2024 వ తేదిన జిరాక్స్ తీయు నిమిత్తం ఒక కవరులో పెట్టుకుని మా ఇంటి వద్ద నుండి తాలూకా ఆఫీస్ సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారిపడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు.కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

సమరశంఖం పూరించండి

(1వ పేజీ తరువాయి)

చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, ఏపీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిఎస్ శ్రీనివాస్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొబ్బిలి శ్రీనివాసరావు, తుపాకి లక్ష్మీనారాయణ, బంగారు రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కేశవ అప్పలరాజు, ప్రసాద్, జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుబండి చంద్రావతి, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు నక్కెళ్ల శ్రీను, కామేశ్వరి, షేక్ పద్మ, పలివేల వీరబాబు, ఎల్ఐసి సత్యన్నారాయణ, కళ్ళ నాగేశ్వరరావు, నరసరాజు తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ వందన సమర్పణ చేశారు.

ఎర్రజెండా ధ్యేయం

(1వ పేజీ తరువాయి)

పంచుకుతింటుందని ఆయన విమర్శించారు. 45.72 కాంటూరులో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి,నిర్వాసితులకు పరిహారం ఇచ్చి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిసెంబర్ 26న జరిగే వందేళ్ల సంబరాలను మండలంలో ఘనంగా జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య, మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య, ఐతా సురేష్ ,కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కూరాకుల బాబూరావు, నకిరికంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన చర్చలు

(1వ పేజీ తరువాయి)

విజయవాడ డైరెక్టర్ తో మాట్లాడి బుధవారం జెడి డాక్టర్ జగదీప్ గాంధీ సీపీఐ, ఏఐటీయూసీ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులతో మూడుగంటల పాటు చర్చలు జరిపారు. చర్చల అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు , ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె. రాంబాబు మాట్లాడుతూ ఇ ఎస్ ఐ ఆసుపత్రి లో ఉన్న రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో దశలు వారి ఆందోళనలు నిర్వహించామని అన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక శాఖ మంత్రి ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. బుధవారం జెడి రాజమండ్రి రావడం, తమతో చర్చలు జరపడం మంచి పరిణామం అన్నారు. ఆయన ఆధ్వర్యంలో వచ్చిన బృందం పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. పడకల ఆసుపత్రి రెండు నెలలలో ప్రారంభం అవుతుందని తెలిపారని అన్నారు. ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

సీసీ కెమెరా లు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. రిఫరల్ వ్రాస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు డబ్బులు వసూలు చేస్తే బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హామీ ఇచ్చారని తెలిపారు. రెండు నెలల్లో హామీలు పూర్తి చేస్తామని, హామీతో ఆందోళన వాయిదా వేస్తున్నామని మధు ప్రకటించారు. ఈ చర్చల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్, ఐఎన్టియూ సి నాయకులు రాజు, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ, నాయుడు, పేపర్ మిల్ రామకృష్ణ పలువురు వైద్యులు పాల్గొన్నారు.

పరిష్కరించాలి

(1వ పేజీ తరువాయి)

సురేష్,రెడ్డి, గంగమ్మ,అరుణ, మణెమ్మ,హేమ, మణి,సింహాద్రి, మహాలక్ష్మి, విజయ, కళావతి, టి.దుర్గ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: రైతులకు పెట్టుబడి సాయం కింద ఇస్తానన్న ఇరవై వేల రూపాయలను తక్షణమే అందించి రైతులను ఆదుకోవాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ పరపతి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు రైతులకు పెట్టుబడి సాయం ఇరవై వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, అధికా రం చేపట్టి ఐదు నెలలు దాటిందని ఇప్పటికీ సాగు సాయం ఇవ్వక పోవడం దారుణమని విమర్శించారు. జిల్లాలో అతివృష్టి వల్ల వేలాది ఎకరాలు సాగుకు నోచుకోలేదని రైతాంగం తీవ్రంగా నష్టపోయిం దని వారిని ఆదుకోవాలని కోనాల డిమాండ్ చేశారు. జిల్లాలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు ప్రారంభిం చాలని, గోనెసంచులు, పురికొసలు రైతులకు అందించాలని, డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని మెట్ట ప్రాంతాల్లో చెరువులు బాగుచేసి సాగునీరు అందించాలని కోనాల డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉందని దాన్ని మాఫీ చేయాలని కోనాల డిమాండ్ చేశారు. రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిం టికి పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోనాల డిమాండ్ చేశారు. రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైవీ ఆనంద్ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ పరపతి కల్పించాలని, గతంలో నష్టపోయిన పంటలకు కూడా వారికి నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, సికిలే పుష్పకుమారి, రైతు సంఘం నాయకులు కర్రి సూరిబాబు, జి.గణపతి,తమరాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర - కలిదిండి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎల్.వి.ఎస్ రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక శాఖ గ్రంథాల యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధిని విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. 14 నుంచి 20 వరకు జరిగిన గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా, వివిధ పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక వైద్యులు కునప రాజు. త్రివేణి, నీలపాల. దీప్తి, షేక్. అమీర్ సుల్తానా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నీలి. మాధవి, సాహితీ మిత్రులు చక్క జగన్మోహనరావు, గ్రంథాలయ శాఖ అధికారి జె .సురేష్ బాబు, పురుషోత్తం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విద్యతోపాటు, వివిధ క్రీడా పోటీలలో కూడా విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత బలుసు నాగేశ్వరరావు పేర్కొన్నారు. 75వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థు లకు బుధవారం మహోత్సవాలు ముగింపు సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహకారాలతో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

పలువురు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యు. రాముడు, మానవతా సంస్థ అధ్య క్షులు మాటూరి సుధీర్, ఏవి సీతారామరాజు, రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - ఉంగుటూరు : చదువుతోపాటు గ్రంథాలయానికి వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఉంగుటూరు ఎంపీడీవో రాజ్ మనోజ్ అన్నారు. బుధ వారం ఉంగుటూరు శాఖా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ జరిగింది. వివిధ పోటీల్లో విజేతలకు ఎంపీడీవో బహుమ తులు అందజేశారు.

కార్యక్ర మంలో పశు వైద్యాధికారి డాక్టర్ శిరీష, పంచాయతీ కార్యదర్శి బొద్దు రవిచంద్ర కుమార్, తల్లాప్రగడ భీమేశ్వర రావు, గ్రంథాలయ పాలకుడు చిట్టూరి గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం కార్యదర్శి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ముదినేపల్లి : ముదినేపల్లి మండలం వడాలి పాల సంఘం కార్యదర్శి పరసా రాంబాబు మృతి చెందగా ఆయన భార్య సాయిలక్ష్మిని పరామర్శించి మిల్క్ యూనియన్ నుండి రూ.25 వేలు, సంఘం నుండి మరో రూ.25 వేలు నగదును మిల్క్ యూని యన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, నియోజక వర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అందజేశారు.

ఈ కార్యక్ర మంలో గుడ్లవల్లేరు చిల్లింగ్ స్టేషన్ మేనేజర్ తోట సత్యనారాయణ, సూపర్వైజర్ గోరంట్ల గోపిరాజు, వేతన కార్యదర్శి పసర మనోజ్, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్‌చార్జీలు పెంచితే ప్రభుత్వాన్ని తరిమికొట్టడం ఖాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు పెంచి విని

యోగదారులపై భారం మోపబోమని, రైతులపై విద్యుత్ భారాలు మోపబోమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని, కూటమి ప్రభుత్వం అమలు చేయకపోతే విద్యుత్ వినియోగదారు లంతా ఐక్యమై, ప్రభుత్వం పై తిరగబడతారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) కొయ్యలగూడెం మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆంజనేయరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపుపై, తూర్పు మధ్య దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీల్లో, పెంపుదల ప్రతిపాదనల వల్ల విద్యుత్ వినియోగ దారులపై కోట్లది రూపాయలు భారం పడుతుందని ఆంజనేయ రాజు పేర్కొన్నారు. వినియోగదారుల పై యూనిట్ కు ప్రతి నెలకు అదనంగా 50 పైసల నుండి రెండు రూపాయల 50 పైసల వరకు భారం పడబోతున్నదని ఆంజనేయరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అనవసరపు అదనపు ఖర్చులను , ప్రజలపై వేసి విద్యుత్ చార్జీలను పెంచితే చూస్తూ ఊరుకోమని అన్నారు. 2000 సంవత్సరం జూలై నెలలో కూడా ఆనాడు ప్రభుత్వాన్ని వినియోగ దారులంతా విద్యుత్ చార్జీలు పెంచవద్దని ఆందోళన చేసిన సందర్భంగా, నలుగురు యువకుల్ని నాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం తుపాకీ గుండ్లకు బలి చేసిందని పేర్కొన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపితే విద్యుత్ వినియోగదారులంతా, ఐక్య కూటమిగా ఏర్పడి కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టడం ఖాయమని, ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర -పెంటపాడు : మండలంలోని కస్పా పెంటపాడు గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలం కేటాయించి గృహం కట్టుకోవడానికి రుణం ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కే. పెంటపాడు గ్రామంలో ఇండ్ల స్థలాల అర్హులతో సమావేశమయ్యారు. ఇంటింటికి వెళ్లి ఇండ్ల స్థలాల ధరఖాస్తు పత్రాలు

పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పరిపాలనలో కొద్ది మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మాణానికి నిధులు ఇచ్చారని, కొంతమందిని అర్హులుగా గుర్తించి భూమి ఇవ్వగా కోర్టు పెండింగ్ లలో ఉన్నదని కాలం వెళ్లబుచ్చారని విమర్శించారు. గత ప్రభుత్వం పేదల పట్ల ఉదాశీనత వైఖరి వల్లనే ఓటమి చవి చూసిందని,మరోసారి ఆ విధంగా జరగకుండా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వారు ఇచ్చిన హామీ మేరకు గ్రామాలలో మూడు సెంట్లు భూమి, గృహ నిర్మాణానికి రుణం ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమిల్లి పని శ్రీనివాస్ రెడ్డి మహిళలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపు

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రంథాలయ వారోత్సవాల వల్ల విద్యార్థు లలో విజ్ఞానం, క్రమశిక్షణ పెంపొందుతుందని ఎస్.ఐ వెంకన్న అన్నారు. ధర్మాజీగూడెం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఈయన ముఖ్య అతిథిగా

పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకునే మార్గాలను విద్యార్థులకు సూచించారు. వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గారపాటి నాగ బుద్ధ వరప్రసాద్(బుజ్జియ్య) అనన్య పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు,ప్రకాశ రావు,చిట్టియ్య గ్రంథాలయ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవరుచుకోవాలి

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం చాటపర్రు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారి కే.వాసుకి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది, బి.కె.ఎం.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఎస్ ఎ ఎస్ జె డిగ్రీ కాలేజీ అధ్యాపకులు కొండా రవి,సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విశ్రాంత గ్రంథాలయ అధికారి దొడ్డపనేని రాధాకృష్ణ ,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓ సుబ్బారావు, చాటపర్రు లిటిల్ ఫ్లవర్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ బి సత్యవాణి, జూనియర్ కాలేజీ కెమిస్ట్రీ అధ్యాపకులు పి.రాము, చాటపర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి శ్రీనివాస్, బీకేఎంయు నాయకులు పొట్లేలు పెంటయ్య తదితరులు మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు, పాఠకులకు వివరించారు. గ్రంథాలయాలు విజ్ఞానంతో పాటు ఎంతోమందిని భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో దోహదపడ్డాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయాలకు వెళ్లి అనేక పుస్తకాలను అధ్యయనం చేయాలని వారు కోరారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల,లిటిల్ ఫ్లవర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలు తదితర పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలైన వారికి పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు, సర్టిఫికెట్లను అందించినట్టు గ్రంథాలయ అధికారి వాసుకి తెలిపారు.

పాల సేకరణ ధర పెంపుపై హర్షం

విశాలాంధ్ర - ముదినేపల్లి : దేశంలో ఎక్కడా లేనివిధంగా కృష్ణ మిల్క్ యూనియన్ పాడి రైతులకు బాసటగా నిలిచిందని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు.

ముదినేపల్లి మండలం గురజ పాల సొసైటీలో సొసైటీ సభ్యుల, అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 డిసెంబర్ 1 నుండి పాల సేకరణ ధర లీటరుకు 2 రూపాయలు పెంచుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నిర్ణయం పై మండలంలోని వివిధ సంఘాల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. పెంచిన పాల సేకరణ ధరలో 11 శాతం వెన్న గల గేదె పాలకు రూ. 90.20 పైసలు 4 నెలలకు 10 శాతం బోనస్‌తో కలిపి రూ.99.22 ధర చెల్లించడం దేశంలోనే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి కొల్లి ఈశ్వరబాబు, గురజ, పెయ్యేరు, వడాలి, చెవురు, తామరకొల్లు సంఘాల అధ్యక్షులు ఉప్పలపాటి శ్రీలక్ష్మి, హనుమర పెర్నీడు, ఈడే బాబుజీరావు, సి హెచ్ వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

అపార్ నమోదులో ఇబ్బందులు తొలగించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: విద్యార్థుల పూర్తి వివరాలను నమోదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్‌ను ఆధార్‌తో అనుసంధానం చేసే ప్రక్రియకోసం ధర్మాజీ గూడెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తల్లిదండ్రులకు ఎదురవుతున్న సమస్య లను ఎంపీడీవో వాణికి తెలిపారు. విద్యార్థులకు ప్రయోజనం కలిగించే అపార్ విధానంలో విద్యార్థుల పుట్టుక తేదీని కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంది. పుట్టుక వివరాలు లేని విద్యార్థులకు ఇబ్బం దులు ఎదురవు తున్నాయి. పాఠశాలలో నమోదు చేసిన పుట్టుక తేదీతో విద్యార్థులకు సమస్య ఉండేది కాదు. పాఠశాలలో నమోదు చేసే పుట్టుక తేదీ వల్ల అనేక ప్రతికూల పరిణామాలు తలెత్తడంతో కేంద్ర ప్రభుత్వం కొత్త విధా నాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ విధానంలో పాఠశాలలో వేసే పుట్టుక తేదీ కాకుండా పంచాయితీలో నమోదయ్యే పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని పరిగణలోకి తీసుకుని అపార్ అనుసంధానం తప్పనిసరని నిర్దేశిం చారు. ఈ విధానంలో పలువురు విద్యార్థు లకు పంచాయితీ వారు

ఇచ్చిన పుట్టుకకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు లేవు. ఇటువంటి వారికి అపార్ అను సంధానం కావటం లేదు. ఇటువంటి వారు ఈ కేంద్రానికి తనిఖీకి వెళ్లిన ఎంపీడీవోకి విద్యా ర్థుల తల్లిదండ్రులు సమస్యను వివరిం చారు. పంచాయతీలో పుట్టుక తేదీ నమోదు కాలేదని పాఠశాలలో నమోదు చేసిన పుట్టుక తేదీలను పరిగణలోకి తీసుకొని ఆధార్ అనుసంధానం చేయాలని ఎంపీడీవోను కోరారు. ఇది తన పరిధిలోని సమస్య కాదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అపార్ వల్ల ఎన్నో ప్రయోజ నాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు విద్యార్థులకు ఉండవని తెలిపారు.

మహిళల రక్షణ కోసం మహిళా రక్షక్ టీమ్

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : నేడు సమాజంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,ఇతర నేరాలు నుంచి రక్షణ కల్పించి వారికి సత్వర న్యాయం అందించడమే

ధ్యేయంగా మహిళల రక్షణ కోసం జిల్లాలో మహిళ పోలీసు సిబ్బందితో మహిళా రక్షక్ టీమ్ లను జిల్లా ఎస్.పి. అద్నాన్ నయీం అస్మి, బుధవారం పోలీస్ కార్యాలయంలో జండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.పి.మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి ప్రాధాన్యత మహిళల భద్రత అని, మహిళలలో ఆత్మస్థైర్యం నింపాలన్న లక్ష్యంతో పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మహిళా రక్షక్ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు,ప్రతి మహిళా రక్షక్ వాహనం ద్వారా మహిళా పోలీస్ సిబ్బంది కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషను,పబ్లిక్ ప్లేసెస్ లో గస్తీ తిరుగుతూ ఉంటారని తెలిపారు. 112 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఏదైనా ఫిర్యాదు అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అవసరమైన చర్యలు చేపడతారని, కేవలం రక్షణ చర్యలకే పరిమితం కాకుండా కళాశాలలు, పాఠశాల లలో బాలికలకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) వి. భీమారావు, ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.సత్యనారాయణ, డీఎస్పీలు, రావూరి గణేష్, జయసూర్య, డి.విశ్వనాథ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎద్దు దాడిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- లింగపాలెం: ఎద్దు దాడిలో వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన కే.గోకవరంలో జరిగింది. గ్రామానికి చెందిన అబ్బ దాసరి ప్రసాద్(48) ఈ ప్రమాదంలో

మృతి చెందాడు. కూలి పనికి వెళ్లి వస్తుండగా ఎద్దు బెదిరి ఇతనిపై దాడి చేసి ఎత్తి కింద పడవేసింది. ఈ సంఘటనతో తీవ్ర గాయాలవటంతో బాధితున్ని వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటన జరిగి పది రోజులు అవుతుండగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే ఉన్నాడు. పరిస్థితి విషమించటంతో ఆసుపత్రిలో బుధవారం మృతి చెందాడు. ఇతని మృతితో కుటుంబం ఆధారం కోల్పోయింది. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతునిపై ఆధారపడి వృద్ధులైన తల్లిదండ్రులు జీవిస్తున్నారు. ఈ సంఘటనపై ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇతని మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది.

ఖాతాదారుల సేవలే పరమావధి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తమ సంస్థకు వ్యాపారమొక్కటే ప్రధానం కాదని, కస్టమర్ల శ్రేయస్సు కూడా ముఖ్యమేనని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆర్ఇ అండ్ ఎనలైటిక్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్

బి.ఎల్.నరసింహారావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నర్సన్నపాలెం వద్ద ఉన్న హెచ్పి పెట్రోల్ బంకు వద్ద రాష్ట్రస్థాయిలో విజయవాడ రిటైల్ ప్రాంతీయ కార్యాలయ అధికారుల సమక్షంలో జరిగిన ట్రాన్స్‌పోర్టర్స్ మీట్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈమేరకు ఆయన తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, హెచ్పి సంస్థ డ్రైవర్ల ఆరోగ్యం కోసం జీవన్‌ఎల్ ఆసుపత్రి వైద్యులచే నిర్వహించిన కన్ను,డెంటల్ కు సంబంధించిన ఉచిత మెడికల్ క్యాంపుని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,తమ సంస్థ అందించే నాణ్యమైన పెట్రోలియం ఉత్పత్తులతోనే వాహనదారులకు దగ్గరయ్యామని అన్నారు. తమ సంస్థ డ్రైవర్లకు, వాహన యాజమానుల సౌలభ్యం,శ్రేయస్సు కోసం తీసుకువచ్చిన హెచ్పి డ్రైవ్ ట్రాక్ కార్డు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ మేనేజర్ గోకుల్ కన్నన్, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్లు శ్రీనివాస్,మహేష్ కుమార్,సేల్స్ మేనేజర్ క్రాంతి కుమార్,సంస్థ భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు, బంకు యాజమానులు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు, వాహనదారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

విశాలాంధ్ర-కామవరపుకోట: గ్రంథాలయాలు జ్ఞానాన్ని అందజేస్తాయని శాఖ గ్రంథాలయ చైర్మన్ షేక్ ఇబ్రహీం అన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

స్థానిక ఎంపీపీ పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రచయిత్రి కొంకేపూడి అనురాధ రచించిన మహతి అనే పుస్తకాన్ని హైస్కూలు హిందీ ఉపాధ్యాయులు నాగరాజు హిందీలోకి అనువదించిన పుస్తకాన్ని ఆవిష్కరించి గ్రంథాలయానికి బహుకరించారు.స్థానిక ఎంపీయూపీ, హైస్కూలు, ఆదిత్య,విశ్వతేజ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, క్విజ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 45 మంది విజేతలకు గ్రంథాలయ ఉపాధ్యక్షులు కొండూరు రామకృష్ణచే బహుమతులను అందజేశారు. మహతి రచయిత నాగరాజును, బహుమతుల దాత కొండూరు రామకృష్ణలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.గన్‌బాబు, సికే పాల్, గ్రంథపాలకులు ఎం.భీమరాజు, గ్రంథాలయ కమిటీ సభ్యులు టీవీఎస్ రాజు, కొండూరు రాజా,మారం ధనలక్ష్మి బొల్లు వెంకటేశ్వరరావు, వీరమల్ల మధు, ఎం.సుకన్య, సిహెచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో: మంచి పుస్తక పఠనంతో మంచి భవిష్యత్తు చేకూరుతుందని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. 57వ

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ముదినే పల్లి గ్రేడ్-3 శాఖ గ్రంథాలయంలో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి ఎం. శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వై. రామకృష్ణ, ఎస్సై వివిఎస్ వీరభద్రరావు, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మబిక్షాలు, వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ నక్కా కనకమోహన్, కొత్తూరు వెంకటసుబ్బయ్య, జడ్పీ హైస్కూల్, ఇండోసాక్సన్, గౌతమ్, సహాయమాత పాఠశాలల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండిలో : మండల కేంద్రమైన ఉండిలోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గాదిరాజు రంగరాజు అధ్యక్షత వహించారు.

ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అన్నారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రవీంద్ర, ఎస్.ఐ. నసీరుల్లా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలంటే పఠనాశక్తి కలిగి ఉండాలన్నారు. లయన్ ద్వారంపూడి నారాయణ రెడ్డి పది వేల రూపాయలుఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె.వి. కృష్ణమూర్తి, ముదునూరి మహంకాళిరాజు, రుద్రరాజు నరసరాజు, పెన్మెత్స రంగ ప్రసాద రాజు, కాగిత మహంకాళి, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, శ్యామలరావు వివిధ పోటీల విజేత విద్యార్థులు పాల్గొన్నారు.

గణపవరం మండల గ్రామ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు, గణపవరం గ్రామ

పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1దార్ల శివరాం ప్రసాద్ బుధవారం తెలిపారు. గణపవరం మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఎన్ వి ఎస్ నాగేంద్ర కుమార్ (పిప్పర), అసోసియేట్ అధ్యక్షులుగా దైవాల రామాంజనేయులు (సరిపల్లి పంచాయతీ కార్యదర్శి), ఉపాధ్యక్షులుగా సిహెచ్ చంటి బాబు(వెంకట్రాజపురం), జనరల్ సెక్రటరీగా ఎం. బుజ్జమ్మ (సిహెచ్ అగ్రహారం), కోశాధికారిగా ఎ.భాస్కర్ (గణపవరం-3) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. నూతన కార్యవర్గాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు పలువురు అభినందించారు.

త్వరితగతిన గృహప్రవేశాలు చేయించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - పాలకోడేరు : పాలకోడేరు మండలం విస్సాకోడేరు ఫోరునెంబరు పేట లే అవుట్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి ఇంటిని పరిశీలించి, నివాసం ఉంటున్న కాలనీ మహిళలతో మాట్లాడినప్పుడు అక్కడ మహిళలు కాలనీలో వర్షం వస్తే కాలనీ మొత్తం జలమయ అవుతుందని, రహదారి లేకపోవడం వల్ల మొత్తం బురదమయంగా మారుతుందని తెలిపారు. తమకు సరైన త్రాగునీటి సౌకర్యం కూడా లేదని అన్నారు. తమరు స్పందించి కాలనీలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన కలెక్టర్ దశలవారీగా మీ సమస్యలను పరిష్కరిస్తామని, ముందు ప్రాధాన్యత క్రమంలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి రెండు పూటలా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. అక్కడ ఉన్న అధికారులకు గృహ నిర్మాణాలలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలని, లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ హౌసింగ్ లే అవుట్ లలో మొత్తం 96 ప్లాట్లు మంజూరుకాగా వాటిలో 39 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని, గృహప్రవేశం చేసుకుని నివాసం ఉంటున్నారని రూఫ్ లెవెల్ లో 9, ఎల్ ఎల్ లో నాలుగు,బి ఎల్, బి బి ఎల్ లో 15 గృహ నిర్మాణాలు ఉన్నట్లు గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ పిడి జి. పిచ్చయ్య జిల్లా కలెక్టరుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి పిచ్చయ్య, మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ వి ప్రసాద్, తహసిల్దార్ ఎన్.భారతి విజయలక్ష్మి, ఎంపీడీవో వి రెడ్డియ్య, గృహ నిర్మాణ శాఖ డి ఈ పి.శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర - చింతలపూడి : కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు తొర్లపాటి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పట్టణ సిపిఐ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తొర్లపాటి బాబు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జంగారెడ్డిగూడెం పట్టణంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని ఆ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, జనాభాకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. పనిచేసే సమయంలో వేధింపులు మానుకోవాలన్నారు. కార్మికులకు ఇవ్వవలసిన పనిముట్లు, యూనిఫామ్, సబ్బులు, చెప్పులు, బూట్లు,టార్చ్ లైట్లు, రైన్ కోట్స్, ఇవి ఇవ్వటం ఎప్పుడో మానేసారని వీటిని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతలపూడి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వెలగాడ అనురాధ మాట్లాడుతూ యూనియన్ నాయకులు కమిషనర్ కృషి వల్ల రెండు నెలల జీతాలు ఈరోజు కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కరపత్రం ఆవిష్కరణలో యూనియన్ నాయకులు ఒడిత్య బాలు, దాసరి శాయమ్మ, దాసరి రమాదేవి, పొదిలి పుల్లయ్య, దాసరి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

20కి పైగా జిల్లాల్లో యూజర్లకు వీఐ మెరుగైన నెట్‌వర్క్

విశాలాంధ్ర-భీమవరం:ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలోని 20 కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీయంగా మెరుగుపరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వీఐ ప్రకటించింది. హైదరాబాద్, విజయ వాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 కి పైగా సైట్లలో సమర్థవంతమైన 900 ఎం హెచ్ జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగం లోకి తెచ్చిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వీఐ వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్‌వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారన్నారు. దీనితో పాటు వీఐ గిగానెట్ నెట్‌వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్‌ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా ఐదువేలకు పైగా సైట్లలో 2500 ఎం హెచ్ జెడ్ బ్యాండ్ లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా వీఐ తమ స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్ కి పెంచుకుందన్నారు. నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసుకోవడం, తమ వినియోగదారులకు వీఐ యొక్క అత్యుత్తమ నెట్‌వర్క్ అనుభూతిని అందించడం అనే వీఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ విస్తరణ చేపట్టబడిందన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రోడ్లమీద, బహిరంగ ప్రదేశాలలో ప్రజలకు ఇబ్బందికరంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భీమవరం రెండవ పట్టణ సిఐ జి.కాళీ చరణ్ హెచ్చరించారు. బుధవారం విశాలాంధ్ర విలేకరితో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో భీమవరంలో గంజాయి మూలా లను కనిపెట్టి ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాట్లు చేసి 70శాతం గంజాయి అరికట్టామని అన్నారు. భీమవరంలోని విద్యాలయాల్లో ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు కళాశాలల ఎదుట, బస్టాప్ లలో ప్రత్యేక సిబ్బందిని నియమించామని వారి ద్వారా విద్యార్థినిలు, మహిళల పట్ల, ఎవరైనా పోకిరి చేష్టలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణమంతా శాంతి భద్రతలు నెల కొల్పే విధంగా కృషి చేస్తామన్నారు. దీనికి ప్రజలంతా సహకరించా లని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-కాళ్ళ : గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు ఎలా ఉన్నాయో కుల మతాలకు అతీతంగా అందరి హృదయాల్లో ఆయన ఆశయాలు ఉండాలని గ్రామ సర్పంచ్ గేదెల జాన్ అన్నారు. మండలంలోని కలవపూడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహోన్నత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ గేదెల జాన్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంతెన శివాజీ

రాజు బస్ షెల్టర్ ను మంతెన రామరాజు, మంతెన పెద నరసింహారాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గేదెల జాన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు గ్రామంలో కావలసిన సమయంలో దాతలు విరాళాలతో అంబేద్కర్ విగ్రహాన్ని సమకూర్చడం శుభపరిణామము అన్నారు. దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాట్ల వెంకటరామరాజు, కోన జోసెఫ్,సోడదాసి గంగయ్య, చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువదళం ప్రెసిడెంట్ బందెల కన్నయ్య రాజు, దాసి ఏసురత్నం, భలే దిలీప్ కుమార్, గంటా రాజేష్, నేతల యాకోబు, మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు

ఎమ్మెల్యే చింతమనేని

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పార్టీ కోసం సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నిరూపించడానికి మహేష్ యాదవ్ ఎంపికే ఉదాహరణని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చెప్పారు. రాష్ట్ర

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పెనుబోయిన మహేష్ యాదవ్ దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసిపి అరాచక పాలనలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ 2009లో చింతమనేని ప్రభాకర్ తొలిసారి ఎమ్మెల్యేగా రంగంలోకి దిగినప్పుడు తాను పాఠశాల విద్యార్థిగా ఉండే వాడినని, ఆనాటి నుంచి తనను చింతమనేని ప్రభాకర్ ఎంతో ప్రోత్సహించారని, వారి ఆదరణతో క్రమక్రమంగా పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడుగా ఎదిగానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్‌గా అప్పలనాయుడు నియామకం

విశాలాంధ్ర – దేవరపల్లి : ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్‌గా అప్పల నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఆయనను గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డి గర్ల సువర్ణ రాజు జనసేన పార్టీ నాయ కులతో కలిసి బుధవారం విజయవాడ బస్టాండ్ ఆవరణలో ఉన్న విజయవాడ జోన్ కార్యాలయంలో రెడ్డి అప్పలనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినం దన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల జనసేన పార్టీ నాయకులు అనిసెట్టి మధు, పోలుమాటి నాని, ద్వారకాతిరుమల మండలం నాయకులు చిలుకూరి ఫణి, తర గళ్ళ శ్రీనివాసరావు ఆయన వెంట ఉన్నారు. విజయవాడ జోన్ పరిధిలోని మారుమూల గ్రామాలకు సైతం రవాణా సౌక ర్యం కల్పించి ప్రధానంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిం చేలా చర్యలు తీసుకోవాలని సువర్ణ రాజు కోరారు. చిరు వ్యాపారస్తులకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలని రెడ్డి అప్పలనాయుడును సువర్ణ రాజు విజ్ఞప్తి చేశారు.

గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వెలగన సూర్యారావు

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నిడదవోలు నియోజక వర్గం రావిమెట్ల గ్రామా నికి చెందిన టీడీపీ అధ్యక్షులు వెలగన సూర్యారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నాపై నమ్మకముంచి గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే కందుల దుర్గేష్‌కు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బూరుపల్లి శేషారావుకు కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ గా ఉమ్మడి పార్టీల అభివృద్ధితోపాటు గౌడ కుల స్తుల అభివృద్ధికి కృషి చేస్తానని వెలగన సూర్యారావు తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యారావును పలువురు అభినందనలు తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పుల్లారెడ్డి హై స్కూల్

విశాలాంధ్ర - అన పర్తి,బిక్కవోలు : కీర్తి శేషులు పడాల కృష్ణారెడ్డి ఆశయాలకు అనుగుణం గా అత్యున్నత ప్రమాణా లతో ప్రైవేట్ పాఠశాల లకు ధీటుగా పడాల పెద పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేటికీ అదే రీతిలో విజయాలను సాధిస్తుండటం చాలా ఆనందంగా ఉందని ఎన్నారై పడా ల ప్రవీణ్ రెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు మండలం పందలపాక పెద్ద పుల్లారెడ్డి జిల్లా పరిషత్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. 30 మంది విద్యార్థినులకు రూ .20వేల విలువ చేసే దుస్తులు, ఇంటర్ సీఈసీ, ఎంపీసీ విద్యార్థులకు రూ. 25 వేలు విలువగల స్టడీ మెటీరియల్ పడా ల కృష్ణారెడ్డి కుమారుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజు, సత్తి అచ్చిత రామారెడ్డి, కర్రి వీరెడ్డి, పిడి ద్వారంపూడి యు వరాజారెడ్డి, నాగబాబు, ఆదినారాయణ విజయలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఒక్క అక్షరం వెయ్యి మెదడులను కదిలిస్తుంది

డ్రీమ్స్ స్కూల్స్ చైర్మన్ అంగర రమేష్

విశాలాంధ్ర – కడియం : ఒక అక్షరం వెయ్యి మెదడు లను కదిలిస్తుందని డ్రీమ్స్ స్కూల్స్ చైర్మన్ అంగర రమేష్ అన్నారు. కడియం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగిం పు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, వివిధ పోటీల్లో విజేతలుగా గెలు పొందిన విద్యార్థులకు డ్రీమ్ స్కూల్ చైర్మన్ అంగర రమేష్ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా లైబ్రరీ లో కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారిణి శెట్టిపల్లి శ్రీదేవి నిర్మ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీ త సత్యనారాయణ, రిటైర్డ్ విద్యాశాఖ మండల అధికారి లజపతిరాయ్, కడి యం మెడికల్ నోడల్ అధికారి రామకృష్ణ, పండితులు సత్యనారాయణ, వసం తరావు,వెంకటేశ్వరరావు, జయరాజ్,డాక్టర్ గుర్రాల వెంకట్రావు, పాల్గొన్నారు.

తాత్కాలికంగా ర్యాంపు మూసివేత

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజా ఫిర్యాదుల మేరకు తాత్కాలికంగా ర్యాం పు మూసివేస్తున్నట్లు తూర్పు గోదా వరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన రాముడు తెలిపారు. మండలంలో వంగలపూడి ర్యాంపులో బుధవారం లారి యజమాను లకు ఏజెన్సీ నిర్వాహకులు టన్ ఇసుకకు అధిక ధరలు వసువులు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో వాగ్వి వివాదం చోటు చేసుకుంది. దీనితో ర్యాంపు నిర్వహణ నిలిపివేశారు. దీనితో హుటాహుటిన జాయింట్ కలెక్టర్ చిన రాముడు, సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్ ర్యాంపు వద్దకు చేరుకొని లారీ యజమానులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి చెప్పిన ఫిర్యాదులను తహసిల్దార్ శ్రీనివాస్, వి ఆర్ ఓలు రాత పూర్వకంగా నమోదు చేశారు. జేసీ చిన రాముడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చిం దని, వంగలపూడి రాంపులో టన్ను ఇసుక 79 రూపా యలకి విక్రయించాల్సి ఉండగా, టన్ ఇసుక 200 నుండి 400 రూపాయల వరకూ అమ్ముతున్నారని ఉదయం నుండి ర్యాంపు లారీ యజమానులు నిలిపివేశారు అన్నారు. దీనిపై వారి వద్ద నుండి ఫిర్యా దులు రాతపూర్వకంగా స్వీకరించామన్నారు. ఈ ఫిర్యాదుల్లో ర్యాంపు నిర్వహణ క్రమబద్దీకరణ గా లేదని అలాగే అధిక ధరలు వసూలు చేస్తున్నారని లారీ యజమానులు ఫిర్యాదులు పేర్కొన్నారని , దీని కారణంగా ఈ ర్యాంపును ఒకట, రెండు రోజులపాటు విచారణ నిమిత్తం నిలిపివేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ ఏ డి ఫణి భూషణ్, జిల్లా సర్వేయర్ శ్రీనివాస్, అర్ టి ఓ రామ్ నారాయణ్, మైన్స్ టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, స్థానిక ప్రజా ప్రతినిధులు గద్దె సురేష్, కుంచా భాస్కర్ రావు, ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంక్షేమాభివృద్ధికి కృషి

- యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బత్తుల నాగు నియామకం

విశాలాంధ్ర - రాజానగరం : రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా బత్తుల నాగేశ్వరరావు(నాగు) నూతనంగా నియమి తులయ్యారు. మండలం లోని దివాన్ చెరువు గ్రామానికి చెందిన బత్తుల నాగును ఈ మేరకు నియమిస్తూ ఎన్డీఏ కూటమి ఉత్తర్వులు విడుదల చేసింది.మండలంలోని శ్రీకృష్ణపట్నం గ్రామస్థుడైన బత్తుల గత కొన్నేళ్ళుగా దివాన్ చెరువు గ్రామంలో నివాసం ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీకి విధేయు డుగా ఉంటూ సుమారు మూడున్నర దశాబ్దాల కాలంగా పార్టీలో వివిధ ఉన్నత పదవులు అలంకరిం చారు. టీడీపీ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడిగా, తెదేపా మండల బూత్ కమిటీ నాయ కుడిగా, మండల యూత్ కమిటీ అధ్యక్షుడిగా, పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడిగా, మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పార్టీ బీసీ సెల్ కార్యదర్శిగా వివిధ పదవులు నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి నేతలు, యాదవ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా బత్తుల నాగేశ్వర రావు(నాగు) విశాలాంధ్ర తో బుధవారం చరవాణిలో మాట్లాడుతూ తన పై పెట్టిన నూతన బాధ్యతలకు వన్నె చేకూర్చడంతో పాటుగా యాదవ సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. పార్టీలో తన సేవలను గుర్తించి తనపై పెట్టిన నూతన బాధ్యతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ,రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎమ్మె ల్యే బత్తుల బలరామ కృష్ణ, సిఎం టూర్ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తకపఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు లాంటివి అని దేవరపల్లి ఎంఈఓ ఎం తిరుమల దాస్ పేర్కొన్నారు. దేవరపల్లి శాఖ గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. దేవరపల్లి శాఖ గ్రంథాల అధికారి జి అనిత అధ్యక్షతన జరిగిన సభలో ఎంఈఓ తిరుమల దాసు మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న వివిధ గ్రంథాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పాఠ్యపుస్తకాలలో 50 శాతం విజ్ఞానం ఉన్న మిగిలిన 50 శాతం గ్రంథాలయాలలో వివిధ పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం వస్తుందని అన్నారు. విజ్ఞానం ద్వారా తెలివితేటలు పెంపొందుతాయని తద్వారా ఉత్తమ విద్యార్థిగా పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవ్వటానికి గ్రంథాలయాలు తోడ్పడతాయని అన్నారు గ్రంథాలయాధికారి జి అనిత మాట్లాడుతూ గ్రంథాలయాల వారోత్సవాలు నిర్వహించి పాఠకులను ఉత్తేజ పరుస్తుందని అన్నారు. లెక్చరర్ జి గంగరాజు5 మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి విద్యను అభ్యసించా లని, అప్పుడే ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవుతారని అన్నారు. ఈ సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దేవరపల్లి ఎంఈఓ ఎం తిరుమల దాసును గ్రంథాలయ అధికారి జి అనిత సిబ్బంది ఉపాధ్యాయ సత్కరించారు సభలో ఎంఈఓ తిరుమల దాసు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చత్రపతి శివాజీ, లెక్చరర్ దివ్య గ్రంథాలయం ఉద్యోగి సుగుణ , అభివృద్ధి కమిటీ సభ్యుడు గన్న భక్తుల కృష్ణ, పాఠకులు పాల్గొన్నారు దేవరపల్లి శాఖ గ్రంథాలయంలో లెక్చరర్ జి గంగరాజు ఉపాధ్యాయులు ఒరుగంటి శివరామరాజు ఎం ముత్యయ్య జి ఉదయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రిలయన్స్ బయో ఎనర్జీ ప్రాజెక్టు పై అవగాహన

విశాలాంధ్ర - కొవ్వూరు : బయో ఎనర్జీ ప్రాజె క్టు నిర్మాణం వలన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగవని, వాటి వలన హానికరమైన పదార్థాలు విడు దల కావని రిలయన్స్ బయో ఎనర్జీ నిర్వాహకులు తెలిపారు. కొవ్వూరు మండలం పంగిడి గ్రామంలో రిలయన్స్ బయో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణంపై గ్రామ స్తులలో ఉన్న అపోహలపై బుధవారం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలోని ఎలమర్తి రాంబాబు ఫంక్షన్ హాల్లో గ్రామస్తులకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంగిడి గ్రామ నాయకులు ప్రాజెక్టు నుంచి వెలువడిన గ్యాస్, వ్యర్థ పదార్థాల వలన గ్రామస్తు లకు అనారోగ్య పరి స్థితులు ఏర్పడతాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై నిర్వాహకులు వివరణ తెలుపుతూ ప్రాజెక్టు వలన ఎటువంటి గ్యాస్ బయ టకు విడుదల కాదని ఎటువంటి వ్యర్థ పదార్థాలను బయటకు విడుదల చేయమని దీనివలన ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, వివరణ తెలిపారు. ఈ కార్యక్ర మంలో రిలయన్స్ బయో ఎనర్జీ ప్రాజెక్టు నిర్వాహ కులు ఐపంగిడి, కాపవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

నగదు, బంగారాన్ని బ్యాంకులో భద్రపరుచుకోవాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - గోపాలపురం : ఎక్కువ మొత్తంలో నగదు, బంగారాన్ని బ్యాంకు లాకర్లలో జాగ్రత్తపరచు కోవాలని కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ సూచిం చారు. పోలీస్ స్టేషన్లో సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇటీవల గోపాలపురం మండ లంలో సాగిపాడు గ్రామంలో జరిగిన భారీ దొంగ తనం కేసును పోలీసు యంత్రాంగం ఛేదించి సొమ్ము ను స్వాధీరపరచుకోవడం అభినందనీయ మన్నారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 4 15, సీసీ కెమెరాలకు అనుమతి, త్వరలో గ్రామాలలో సీసీ కెమె రాలు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదాలు నివారించ డానికి ఎస్సై సతీష్ కుమార్ చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. గోపాలపురంలో క్రైమ్ రేట్ తగ్గిందని, తనిఖీలు నిర్వహించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

గోదాన మహోత్సవంలో 'సత్తి' దంపతులు



విశాలాంధ్ర - రంగంపేట : అనపర్తి మండలం పొలమూరులో సత్తి రామకృష్ణారెడ్డి పార్వతి దంప తులు నిర్వహించిన గోదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకట రెడ్డి,ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, వైసిపి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

రామచంద్రపురంలో సమస్యల తిష్ట

కమిషనర్‌కు దేవాదుల వినతి

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి, పార్టీ సభ్యులు రామచంద్రపురం పట్టణం మున్సిపల్ కమిషనర్ ఓమ్మోలు అయ్యప్ప నాయుడికి పట్టణ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పట్నంలో సుమారు 28 వార్డులు ఉన్నాయని, వార్డుల్లో సరైన సదుపాయాలు లేవని, డ్రింకింగ్ వాటర్ అస్తవ్యస్తంగా ఉన్నదని, విశ్వకర్మ యోజన పథకం అప్లై చేసి సుమారు సంవత్సరం అవుతోందని, ఇప్పటికే ఈ శిక్షణా తరగతులు అమలు కాలేదని భవన నిర్మాణ చేతి వృత్తిదారుల కార్పెంటర్లు ఉపాధి కోల్పోతున్నామని, విశ్వకర్మ యోజన శిక్షణా తరగతులను రామచంద్రపురంలోనే నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా వంటి వైరల్ జ్వరాలపై ఇంటింటా సర్వేలు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొనుక్కు వెంకటేశ్వరరావు, పితాని బేబీ రావు, అమలాదాసు కృష్ణవేణి, చేతివృత్తుల నాయకులు భీమ శంకరం పాల్గొన్నారు.

జనవాణి కార్యక్రమంలో అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం రూపొందించారని జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్‌తో కలిసి బుధవారం తుమ్మలపల్లి రమేష్ అర్జీలు స్వీకరించారు. మార్కెండేయబాబు, వై శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు దోహదం

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : ప్రతి విద్యార్థి తన విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్‌విఎల్ నరసింహం అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ ,ఫ్యాన్సీ డ్రస్సు పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్‌విఎల్ నరసింహం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని తద్వారా విజ్ఞానాన్ని వికాసాన్ని పొందాలని సూచించారు. గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు బోను రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి దేవాలయం ఎంత ముఖ్యమో గ్రంథాలయం అంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాసరావు అధ్యాపకులు అరుణ, మంజువేణి, బి వై ఎన్ వి ప్రసాద్, కే కళ్యాణ్ కుమార్, ఏ .కిరణ్ కుమార్, కె శివరామకృష్ణ ,ఏ. కోటేశ్వర రావు,విద్యాసాగర్ పాల్గొన్నారు. ఎం యాశ్విని, టి జ్యోతి కిరణ్, ఎన్ దేవి ప్రసన్న, ఏ నవ్య ఫ్యాన్సీ డ్రెస్: కే మేఘన, పి నాగ దుర్గ నవ్య, వి లీల లావణ్య, ఏ అనిత లు బహుమతుల పొందారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - రాజోలు : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని రాజోలు సీఐ నరేష్ కుమార్ బుధవారం హెచ్చరించారు. మలికిపురం చాళీణు జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థి రామేశ్వరపు జయసాయి యువరాజును నలుగురు యువకులు చెట్టుకు కట్టి దారుణంగా చితకబాదిన ఘటన పై ఆయన స్పందించారు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వీడియోను చూసిన పోలీసులు చాళీణు జూనియర్ కళాశాలకు వెళ్లి ఆరా తీశారు. ఈ క్రమంలో విద్యార్థి తండ్రి రామేశ్వరపు శంకర్ తన కుమారుడిని తీసుకెళ్లి ఆసుపత్రిలో చేర్చి మలికిపురం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. విద్యార్థి యువరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవి అనే యువకుడితో సహా మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నలుగురు యువకులను మలికిపురం ఎస్ఐ సురేష్ అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారని ఆయన తెలిపారు.

ఎంఎస్ఎంఇ సర్వేపై అవగాహన

విశాలాంధ్ర - ఆలమూరు : సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) సర్వేపై అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఓ, ఇంచార్జ్ డిఎల్‌పిఓ రాజు అన్నారు. మండల పరిషత్ కార్యా లయంలో బుధవారం మండల పరిషత్ ఎఓ మెహర్ ప్రకాష్, ప్రోగ్రాం ట్రైనర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సంతోషితో కలిసి ఆయన కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వేపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా దీనికి సంబంధించిన నియమాలు, నిబంధనలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలపై స్క్రీన్‌పై వివరించారు. ఈ పరిశ్రమల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. అలాగే ఈ తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందితే పంచాయతీలకు ఆదా య వనరుగా కూడా సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సాయి ప్రసాద్, వెంకటరత్నం, విజయారెడ్డి, సుభాష్, వి వేణి, హరేరామ్ పద్మావతి, గణేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దేవి, విస్సు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - సామర్లకోట : మండలంలోని పెదబ్రహ్మదేవం శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు సభ బుధవారం గ్రంథాలయ అధికారి మణికుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రములు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వై శ్రీహరి, ఉపాధ్యాయురాలు పి కవిత పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమములను విజయవంతం చేసిన అందరికీ మణి కుమారి కృతజ్ఞతలు తెలియజేశారు.

పుస్తక పఠనంతోనే ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : పుస్తక పఠనంతోనే ఉన్నత శిఖరాలు పాఠ్యపుస్తకాల పరిధి దాటి గ్రంథాలయ పుస్తకాలు చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని కపిలేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగా శ్రీనివాస్ అన్నారు. కపిలేశ్వరపురం శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రములు, బహుమతులు అందజేశారు.

ఎక్సైజ్ దాడుల్లో ఇరువురిపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడులలో ఇరువురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. సర్కిల్ పరిధిలోని మండపేటలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు దాడి నిర్వహించి పది మద్యం బాటిల్స్‌తో కే శ్రీనివాస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆలమూరు ఎక్సైజ్ సిఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే యానం నుంచి మద్యం అక్రమంగా తరలిస్తుండగా ఎం రాజేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని రెండు మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థుల జీవితాలలో ధనాభాండాగాలని అన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఒక దేవాలయం వలే భావించి వాటిలో ఉన్న పుస్తకాలను పఠనం చేయడం వలన జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని అన్నారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ హరేరామ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ నిత్య కృత్యాలలో గ్రంథాలయ పట్టణం కూడా ఒక ముఖ్య పనిగా అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి డి సుధామాయి, నాగేశ్వరావు, మాధవ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ అక్రమ నిల్వలపై ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలం కలవలపల్లి గ్రామంలో బుధవారం పౌరసరఫరాల శాఖ అధికారి ఎం.ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు అందిన సమాచారం ప్రకారం కొంతమంది ఇళ్లల్లో అలానే ఆ పక్కనే ఉన్న ఫారాలలో పిడిఎఫ్ బియ్యం అక్రమ నిల్వలు ఉంచుతున్నారని తెలుసుకుని తనిఖీ చేశామని ప్రస్తుతానికి ఎక్కడ దొరకలేదని తెలిపారు. అయితే ప్రభుత్వం పేద ప్రజలకు పూర్తి సబ్సిడీ భరించి బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుందని వారి వద్ద నుండి అక్రమంగా మోటార్ సైకిల్ వాహనదారులు రైస్ మిల్స్ కోళ్ల ఫారాలు వారి వద్ద నుండి అక్రమంగా కొనుగోలు చేసినా, అమ్మకాలు జరిపినా క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా ఉచితంగా వచ్చింది కదా అని బియ్యం అనుకోవద్దని చాలా నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుందని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.. వీరితో పాటు మండలాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నిడదవోలు : మండలంలోని తాడిమళ్లలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ఆదేశాలు మేరకు తాహశీల్దార్ నాగరాజు నాయక్ , ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి దుర్గారావు సర్పంచ్ బయ్యే రాధారాణి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించారు. నిడదవోలు నియోజకవర్గ టీడీపీ మాజీ శాసనసభ్యులు, టీడీపీ ఇంచార్జి శేషారావు ఆదేశాలు మేరకు తాడిమళ్లలో అగ్ని ప్రమాదానికి గురైన ఇల్లును పరిశీలించి బాధిత కుటుంబానికి శేషారావు సోదరుడు బూరుగుపల్లి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగన సూర్యారావు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MOUNIKA CHEKURI (Old Name), W/o SRINIVASA RAJENDRA PRASAD CHEKURI, resident of House No.3-32, Ramalayam Street, Ghantavarigudem, Dubacherla, Nallajerla Mandal, East Godavari District, A.P. I have changed my name as MOUNIKA YALAMARTHI (New Name), W/o. SRINIVASA RAJENDRA PRASAD CHEKURI. Hereafter my name is known as MOUNIKA YALAMARTHI (New Name), W/o SRINIVASA RAJENDRA PRASAD CHEKURI.

ప్రకటన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం తాండవపల్లి గ్రామ కాపురస్తులు గెడ్డం రామన్న, వైఫ్ ఆఫ్ వెర్రమ్మ అను వారు ది 26-4-1979 తేదిన అమలాపురం సబ్ రిజిస్ట్రార్‌లో రిజిస్టర్ చేయబడిన దస్తావేజు 35/1979 ప్రకారం సత్యవతి అలియాస్ దాసరి సత్యవతి అను నేను దత్తత పుత్రికని అయ్యి ఉన్నాను, పైన తెలిపిన దస్తావేజు అమలు పరచబడిన తేది నుండి నేను మాత్రమే వారికి వారసురాలిగా ఉన్నాను. మరియు వారికి ఆ తర్వాత ఎటువంటి సంతానం కలిగి ఉండలేదు మరియు యావదాస్తికి నేనే వారసురాలిగా ఉన్నాను. ఇందు విషయమే ఎవరికయినా అభ్యంతరం ఉన్నయెడల 15 రోజులలో ఈ చిరునామాలో సంప్రదించగలరు.

డోర్ నెం: 2-57/1
తాండవపల్లి, అమలాపురం మండలం,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఫోన్ 9502162654.

నూతన మారుతీ డిజైర్ విడుదల

విశాలాంధ్ర - అమలాపురం : ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ మార్కెట్లోకి నూతనంగా తీసుకువచ్చిన ఆధునికరించిన డిజైర్ వాహనాన్ని అమలాపురం ఎస్బిఐ రీజనల్ మేనేజర్ ఎంవీవీఎం కృష్ణ విడుదల చేసారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మా ఎస్బిఐ లానే మారుతీ వాహనాలు కూడా నమ్మకానికి ప్రతీకలు అని అన్నారు. బుధవారం యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని ఆధునీకరించడం, 5 స్టార్ సేఫ్టీతో తీసుకురావడం ముదావహమని అన్నారు. ఈ సందర్భంగా ఎస్బి మోటార్స్ జీఎం మద్దుల విఎస్ శ్రీరామ గుప్త మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచి మేరకు నూతన డిజైర్లో సన్ రూఫ్, 360 వ్యూ కెమెరా, లెడ్ క్రిస్టల్ విజన్ హెడ్ ల్యాంప్స్, 6 ఎయిర్ బ్యాగ్స్ ,టైర్ ప్రెషర్ మానిటర్ వంటి ఆధునిక హంగులతో తీసుకు వచ్చినట్లు తెలిపారు. నూతన జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్ ద్వారా 25.71 కేఎం మైలేజ్ మరియు సీఎన్జీ మోడల్లో 33.73 కేఎం కేజీకి మైలేజ్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌యూసీసీ మెంబర్‌గా నాగేశ్వరరావు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ మెంబర్‌గా శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు జనసేన పార్టీ చెందిన గొర్లి నాగేశ్వరరావు నియమితులయ్యారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అధి నాయకత్వంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కృషితో నాగేశ్వరరావును డిఅర్‌యుసిసి మెంబర్‌గా నియమించారు. ఆ నియామక పత్రాన్ని ఎంపి చేతుల మీదుగా నాగేశ్వరరావు అందుకున్నారు. ఈ సంధర్భంగా నాగేశ్వరరావును ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు నాగేశ్వరరావును అభినందించారు.

పుదుచ్చేరి లోకల్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీతో ఎమ్మెల్యే గొల్లపల్లి భేటీ

విశాలాంధ్ర - యానాం : యానాం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం సెక్రటరీ జవహర్‌ని కలసి యానాంలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి సంబంధించిన జీతాలపై చర్చించారు. విద్యాశాఖలో ఈ విద్యా సంవత్సరంలో నెలలుగా యానాం పారా టీచర్స్ నియామకం అలసత్వంపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు పారా టీచర్స్ నియామకం చేయకపోవడానికి అనుమతులు మంజూరు చేయలేదని, ఈ నియామకంపై ప్రభుత్వాన్ని నమ్ముకుని ఉన్న నిరుద్యోగులపై ఎందుకు ఇంత వివక్ష అని అడిగారు. మిగిలిన ఈ ఆరు నెలలలో అయినా వారిని నియమించి న్యాయం చేయాలని కోరారు. జవహర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా సమస్యని విద్యాశాఖ మంత్రి, చీఫ్ సెక్రెటరీలతో సంప్రదింపులు చేసి వారికి అతి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

శ్రీకాంత్‌కు పలువురి అభినందనలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట తెలుగుదేశం సీనియర్ నాయకుడు పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్ సేవలను గుర్తించి గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. బడుగు శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీలో విశేష సేవలు అందిస్తూ గత కౌన్సిల్లో కౌన్సిలర్‌గా పనిచేసి పట్నంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు కలిగి తెలుగుదేశం పార్టీని అహర్నిశాల ముందుకు తీసుకెళుతున్న గుర్తింపు గానే ఈ పదవి లభించిందని పలువురు ఆయన్ని అభినందించారు. సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్‌ను పట్టణ టీడీపీ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, కౌన్సిలర్ బలుసు వాసు, మాజీ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, భీమేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, తాతపూడి వంశీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు శ్రీకాంత్‌ను పూలమాలలతో ముంచెత్తి శుభాకాంక్షలు తెలిపారు.

బాలలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తే

పోక్సో చట్టం అమలు : కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో బాలల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల పోక్సో చట్టం క్రింద కఠినమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. బుధవారం స్థానిక అంబేత్కర్ భవన్ స్టేడియంలో ఐసిడిఎస్, విద్య, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగాను, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు గౌరవ అతిధులుగాను హాజరై జ్యోతి ప్రజ్వలన తో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రసంగిస్తూ బాలలకు ప్రత్యేక హక్కులు కల్పించి, వారి రక్షణ కొరకు పోక్సో వంటి కఠినమైన చట్టాలను అమలు చేస్తామన్నారు. అయినప్పటికీ బాల ల పట్ల లైంగిక అకృత్యాలు, కొనసాగడం దురదృష్ట కరమని, ఇటువంటి దురాగ తాలను అరికట్టవలసిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉం దన్నారు. చైల్డ్ సేఫ్ జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దే లక్ష్యంగా జిల్లాలో 6 నెలల పాటు ఉద్యమ కార్యాచరణను అమలు చేపట్టి, చైల్డ్ అబ్యూజ్ నివారణకు గుడ్-బ్యాడ్ టచ్ గురించి, బాలబాలికల్లోను, పిల్లల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం పట్ల పెద్దలలోను విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. తమ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే బాలలు 1098, 112 హెల్ప్ లైన్లకు ఫోన్ చేయవచ్చునని, 7331126044 నెంబరుకు వాట్సాప్ ద్వారా కూడా తెలియజేసి తక్షణ సహాయం పొందవచ్చున్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల దినోత్సవం పురస్కరించి జిల్లాలో వివిధ అంశాలలో ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రసంశా పురస్కారాలను పంపిణీ చేశారు. అలాగే పియం కేర్స్, సియం కేర్స్ పథకాల క్రింద సంరక్షణ పొందుతున్న పిల్లలకు బహుమతులును అంద జేశారు. అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, ఐసిడిఎస్ పిడి కె ప్రవీణ, డిఈఓ పి రమేష్ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపి, తమ హక్కులను, రక్షణ వ్యవస్థలను ఏవిధంగా వినియోగించు కోవాలో వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ సభ్యులు టి ఆదిలక్ష్మి, కార్మికశాఖ ఎసి యం బుల్లిరాణి, డిఆర్డిఏ ఎపిడి యంయం జిలానీ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సిహెచ్ వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా ప్రసన్నకు టీడీపీ నాయకుల అభినందనలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన బూసి విద్యా ప్రసన్న దంపతులను బుధవారం టిడిపి సీనియర్ నాయకులు ఈదల సత్తిబాబు, ఈదల నల్ల బాబు అభినందించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వం ఏజీపీగా విద్యా ప్రసన్నను నియమించడంతో ఆమె ఇటీవల ఎజీపిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆమెను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - కరప : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటితో ముగిశాయని కరప శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ ఫణింద్ర కుమార్, వేలంగి శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ పివి రంగయ్య పేర్కొన్నారు. వేలింగ్ లైబ్రరీ నందు విద్యార్థులకు గ్రామ పెద్దలు చేతుల మీదుగా బహుమతులు అందజేశామని పివి రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మెర్ల వీరయ్య చౌదరి, బోండా వెంకన్న రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తాళ్లరేవు : మండలంలోని పి మల్లవరం పంచా యతీలో రైతు ధూళిపూడి వెంకట రమణ (బాబి) తన కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో తొలిసారిగా తొలకరి పంట "బర్మా బ్లాక్" వరి సాగు చేసారు. బుధవారం అధికారులు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు అందరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పంట చేనులో 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేయగా దానిని అధికారులు ఎకరాకు 22 బస్తాలు దిగుబడి వచ్చినట్టుగా ధృవీకరించారు. ఈ సందర్భంగా ఇదే ప్రకృతి వ్యవసాయం అధికారులు సూచనలు ప్రకారం రైతులు చేయగలిగితే మరింత దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటి ధనలక్ష్మి, సిబ్బంది వెంకటలక్ష్మి, సతీష్, వాడపల్లి, భవానీ దడాల సత్తికొండ, విళ్ళ సత్యనారాయణ, రామరాజు, సింహాచలం, మహేష్, కొండ, చిన్న, అబ్బిరెడ్డి నాగేశ్వరరావు, నిమ్మకాయల మూర్తి, ఆనాల పాపా రావు, పంపన రామకృష్ణ, వెంటపల్లి నాగభూషణం, ఉండ్రు చినబాబు, వ్యవ సాయ శాఖ అజయ్, సుధ, అనీల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అప్రమత్తం : డీఎస్పీ

విశాలాంధ్ర - జగ్గంపేట : వివిధ రూపాల్లో జరిగే సైబర్ నేరాలపై విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం డిఎస్పీ హరిరాజు సూచించారు. స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో పోలీసుశాఖ ఆద్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్పీ మాట్లాడుతూ ఫోన్లలో వచ్చే మెసేజ్లు, ఈ మెయిల్స్ వచ్చే లింక్స్ ఓపెన్ చేయరాదన్నారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 24 గంటలలోపు 1930 టోల్ ఫ్రీ నంబరుకి ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వైఅర్ కె శ్రీనివాస్, ఎస్ఐ రఘునాధరావు, కళాశాల ప్రిన్సిపాల్ దేవరపల్లి చెన్నారావు, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ పివివి సత్యన్నారాయణ, విశ్వేశ్వర్, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాం గ్రామంలో గ్రంథాలయ ఉత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - పిఠాపురం : మండల పరిధి గ్రామమైన మల్లంలో నవంబర్ 14 నుండి 20వ తేది వరకు గ్రంధాల జాతీయ మహెూత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రంధాలయ నిర్వాకులు మలాదేవి ఆధ్వర్యంలో వ్యాసర చన పోటీలు నిర్వహించి చివరి రోజు బుధవారం వ్యాస రచనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ఏర్పాటు చేసి మల్లాం హైస్కూల్ ప్రధోనోపాధ్యాయులు సిహెచ్ చిన్నోడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నాని బహుమతులు ప్రదానం చేసారు. వ్యాస రచనలో పోటీలో మొదటి బహుమతి టిజెఎఎస్‌షఆర్, సినియర్ విభాగంలో మొదటి బహుమతి వినిషా, రెండవ పబహుమతి బి సాయిలక్ష్మ, మూడవ బహుమతి వి లక్ష్మి, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి విఎల్ఎస్ గంగాభవాని, రెండవ బహుమతి జి కృపారాణి, మూడవ బహుమతి డి నవ్యశ్రీ గెలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శులు, ప్రజానీకం పాల్గొన్నారు.

గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వీరమళ్ల వరలక్ష్మి

విశాలాంధ్ర - ఉండ్రాజవరం : రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఉండ్రాజవరానికి చెందిన వీరమళ్ళ వరలక్ష్మి నియమించబడ్డారు. నియమించిన ఈ కార్పొరేషన్‌లో 15 మంది డైరెక్టర్లుగా ఉంటారు. వీరిలో 12మంది టిడిపి నుండి, జనసేన నుండి ఇద్దరు, బిజెపి నుండి ఒకరు ఎంపిక అయ్యారు. జనసేనకు చెందిన ఇద్దరిలో వరలక్ష్మి ఒకరు. ఈమె ప్రస్తుతం జనసేన పార్టీ నుండి ఉండ్రాజవరం ఎంపీటీసీగా ఉన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

కాకినాడజిల్లా, కాకినాడ రూరల్ మండలం, కొవ్వూరు గ్రామం. డో.నెం. 2-60 కాపురస్తులు కరెడ్ల శ్రీను, S/o. సూర్యనారాయణ గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నాయొక్క అస్తికి సంబంధించి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 2901/1972. జెరాక్స్ నిమిత్తం కాకినాడ జగన్నాధపురం వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. దొరినవారు ఈ క్రింది అడ్రసుకు ఇవ్వగలరు.

కరెడ్ల శ్రీను, S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 2-60, కొవ్వూరు గ్రామం, కాకినాడ రూరల్. సెల్: 99637 43395

ఎమ్మెల్సీ ఎన్నికల విధులపై శిక్షణ

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొనే మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఇందుకు సంబంధించి శిక్షణ సామగ్రి పై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏఆర్వో, సహాయ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాల నిర్వహణ, పోలింగ్ రోజున విధులు నిర్వహించే విధి విధానాలు పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టరు ప్రశాంతి, డీ ఆర్వో టి సీతారామ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లడుతూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది నిర్వహించే విధులపై స్పష్టమైన అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల విధానంలో ఈ వి ఎమ్ యంత్ర పరికరాలతో కాకుండ, బ్యాలెట్ పేపర్ ఉపయోగించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలని పేర్కొన్నారు. ఫారం నెంబర్‌లలో మార్పు తప్ప ఒకే విధంగా భర్తీ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న వారినే పోలింగ్ కేంద్రాల విధుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. ఓటరు స్లిప్ మడత పెట్టడం పై తగిన జాగ్రత్తలు తీసుకుంటే, ఇన్వాలిడ్ ఓటు లేకుండా చూడడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో ఓటు లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కలెక్టరు తెలియ చేశారు. ఈ శిక్షణా తరగతులకి ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి ఎమ్. మాధురీ, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులంతా క్షేమం : మంత్రి సుభాష్

విశాలాంధ్ర – అమలాపురం : అనంతపురం జిల్లా సింగనమల మండలం లోలూరు గ్రామంలోని సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ లో బుధవారం జరిగిన సంఘటనపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. పరిశ్రమలోని వెసెల్ మరమ్మతులు నిమిత్తం ఇద్దరు కార్మికులు వెల్డింగ్ పని చేస్తుండగా ఊపిరాడక సొమ్మసిల్లి పడటంతో వారిని రక్షించేందుకు వెళ్లిన మరో నలుగురు వ్యక్తులు కూడా ఊపిరి ఆడక ఇబ్బంది పడ్డారన్నారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అధికారులు వారిని స్థానిక కిమ్స్ ఎమర్జెన్సీ హాస్పిటల్లో చేర్పించి తగు చికిత్స ఇప్పించామన్నారు. ప్రస్తుతం కార్మికులంతా క్షేమంగా ఉన్నారని, ఎలాంటి హామీ జరగలేదని వెల్లడించారు. ఆసుపత్రి నుంచి బుధవారం ఇద్దరినీ డిశ్చార్జ్ చేయగా మిగిలిన ఇద్దరిని శనివారం డిశ్చార్జ్ చేస్తామని ఆసుపత్రి వైద్యులు చెప్పారన్నారు. మరో ఇద్దరుని డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కార్మిక శాఖ అధికారులుకి తగిన ఆదేశాలు ఇచ్చామని మంత్రి సుభాష్ వెల్లడించారు.

నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం

సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భేటీ

విశాలాంధ్ర – సీతానగరం, రాజానగరం: రాజానగరం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందేజేయాలని ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. శాసన సభ విరామ సమయంలో ఏపీ సీఎం చంద్రబాబుతో బుదవారం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో తమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని వివరించారు. రాజానగరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకుషంగా చర్చించారు. తాగునీరు సాగు నీరు, పురుషోత్తపట్నం భూముల నష్టపరిహారం , కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ సమస్యలు, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజ్ ఆవశ్యకత, ఆసుపత్రుల అభివృద్ధి, కొత్త హాస్పిటల్ నిర్మాణాలు, రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం, ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం సిఎం చంద్రబాబుకి వినతి పత్రాన్ని అందజేశారు.దీనిపై సిఎం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పెండింగ్ పనులు అలాగే కొత్త పనులు పూర్తి చేస్తామనీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పనితీరును సీఎం అభినందించారు.

అత్యాచారం, హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

విశాలాంధ్ర ప్రతినిధి– ఏలూరు : రెండున్నర సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన ఒక కిరాతకుడిపై ఫోక్సో కేసులో నేరం రుజువు కావడంతో ఆ ముద్దాయికి జీవిత ఖైదు విధిస్తూ ఏలూరు జిల్లా పోక్సో యాక్ట్ స్పెషల్ కోర్ట్ జడ్జి ఎస్.ఉమా సునంద తీర్పునిచ్చారు. మైనర్ బాలికల విషయంలో అత్యాచారాలకు పాల్పడే ముద్దాయిలకు శిక్ష పడేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు మానిటరింగ్ సెల్ పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా ఈ సత్ఫలితాలు సాధ్యమవుతున్నాయి. జిల్లాలోని గణపవరం మండలం కేశవరం గ్రామానికి చెందిన బొడ్డు ఏసు అనే వ్యక్తి 2017వ సంవత్సరం మార్చి 29వ తేదీన సంత మార్కెట్ ప్రాంతంలోని తన ఇంటి సమీపంలో కొందరితో అసాంఘిక కార్యకలాపాల వీడియోలు చూసి ప్రేరణ చెందాడు. అంతటితో ఆగకుండా మంచంపై నిద్రిస్తున్న తన రెండున్నర సంవత్సరాల మనవరాలును పంట పొలాల్లోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే ఈ ఘటనతో బాలికకు తీవ్ర రక్తస్రావం అవుతుండడంతో ఇంట్లో చెబుతుందనే ఉద్దేశంతో ఆ బాలికను పంట బోధిలో వేసి హత్య చేశాడు. విషయం తెలుసుకున్న మృతురాలి తల్లి బొడ్డు పోచమ్మ మార్చి 30వ తేదీన గణపవరం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరస్వామి కేసు నమోదు చేయగా ఇన్చార్జి సీఐ వెంకటేశ్వరరావు దర్యాప్తు ప్రారంభించారు. గణపవరం సిఐగా వచ్చిన దుర్గాప్రసాద్ ముద్దాయి యేసును అరెస్టు చేసి కోర్టులో హాజరపరచగా తదనంతరం డిఎస్పి వెంకటేశ్వరరావు దర్యాప్తు చేసి కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో కోర్టు వారి ఎదుట వాదోపవాదాలను అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ డివి. రామాంజనేయులు వినిపించిన నేపథ్యంలో ముద్దాయి నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధించడంతోపాటు రూ.5 వేలు జరిమానా చెల్లించడంతో పాటు బాధితురాలు కుటుంబానికి రెండున్నర లక్షల రూపాయలు చెల్లించాలని తీర్పు నిచ్చారు. అదేవిధంగా సాక్షాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు ముద్దాయికి మరో ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ సునంద తీర్పు నిచ్చారు. ఈ కేసులో సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరిచిన గణపవరం ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, ఎస్సై మణికుమార్, కోర్టు కానిస్టేబుల్ వై.రాజేష్ లను జిల్లా ఎస్పీ కిషోర్ అభినందించారు.

తాళ్లూరి మఠం ఆస్తిపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర – గండేపల్లి : మండలంలోని సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన తాళ్లూరు మఠంపై జరుగుతున్న వివాదానికి పరిష్కరించే పనిలో పురావస్తు శాఖ అధికారులు ప్రజాభిప్రాయం సేకరించారు. బుధవారం తాళ్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో మఠం ఆస్తులపై ఉన్న వివాదాన్ని తొలగించేందుకు ఆ గ్రామస్తుల నుంచి అభిప్రాయాలను పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి ఆధ్వర్యంలో పురావస్తు, దేవాదాయ, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందు పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాద్ ఆచార్యులు మాట్లాడుతూ ఈ వెంకటేశ్వర స్వామి వారి గుడిని అప్పటి జీయర్ వారు కట్టించడంలో ఎంతో సహకరించారన్నారు. తాళ్లూరు మఠం ప్రసిద్ధి చెందిందని దాని పూర్తి హక్కులు తమ వాళ్ళకే ఉన్నాయంటూ ఆచార్యులు తాళపత్ర గ్రంథాలను చూపించారు. అందువల్ల తమకే ఈ మఠాధిపతిగా కొనసాగే పూర్తి హక్కును ఇవ్వాలని ప్రజల సమక్షంలో అధికారులను కోరారు. తాళ్లూరును మఠంగా గుర్తిస్తూ అయోధ్య, చినజీయర్ స్వామి వారి మఠాల నుండి తమకు సమాచారం వస్తుందని చెప్పారు. దీనిపై వంశపారపర్య అర్చకులు జేవీ నరసింహామూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందు ఈ మఠం దేవాదాయ శాఖ నుంచి తొలగించి మఠంగా గుర్తించాలని చెప్పారు. ఇది ఒక వ్యక్తిని మఠాధిపతిగా ప్రకటించకుండా ప్రభుత్వ ఆధీనంలోనే సంరక్షించే బాధ్యతలను చేపట్టాలని జేవీ సూచించారు. ఆచార్యులు చూపిస్తున్న పత్రాలు సరైనవి కాదని అందువల్ల ఆయన నకిలీ పత్రాలు సృష్టించాడని దానిని పరిగణలోకి తీసుకోకుండా వాటిని ఆచార్యులకి ఇచ్చిన పురావస్తు శాఖ అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి స్పందిస్తూ మఠానికి చెందిన ఆస్తుల దుర్వినియోగంపై కొన్ని అభియోగాలు వచ్చాయని వాటిని ప్రజల సమక్షంలో అభిప్రాయాలు సేకరించి నివేదికను తమ ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

పేదింటి కల సాకారం చేయండి

విశాలాంధ్ర – అమలాపురం : చంద్రబాబు ఎన్నికల హామీలను అమలు దిశగా పేదవాళ్ళు సొంత ఇంటి కల సాకారం చేయాలని కోరుతూ సీపీఐ ఈదరపల్లి గ్రామశాఖ సచివాలయం అధికారికి అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కాళ్ళ భీమరాజు, కురచ నాగేశ్వ రావు, చొల్లంగి సోమరాజు, లక్ష్మణస్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

- రైస్ మిల్లు వద్ద ధాన్యాన్ని వెనువెంటనే అన్ లోడింగ్ చేయించాలి
- జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర – పెంటపాడు : పెంటపాడు మండలం పరిమెళ్ళ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా జాయింటు కలెక్టరు రాహుల్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరిమెళ్ళ, యానాలపల్లి కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో ఆయన మాట్లాడారు. రైతు సేవా కేంద్రంలో వరి తేమ శాతం చూసే టెక్నికల్ మిషన్, రిజిస్టర్లను, ఇతర టెక్నికల్ పరికరాలను పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఇంతవరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని, కొనుగోలుకు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యినవా, ఇంకా మీ పరిధిలో ఎంత ధాన్యం రావాల్సి ఉందని, మీ పరిధిలో ఉన్న రైతులు అందరికీ అవగాహన కల్పించారా అని జేసీ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. కొనుగోలు ప్రక్రియకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించుకుని రైతులకు మంచి సేవలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, మిల్లర్ల వద్ద తేమ శాతం పరికరాలలో వ్యత్యాసాలు ఉత్పన్నం కావని ఆయన స్పష్టం చేశారు. రైతు తమకు ఇష్టం వచ్చిన రైసు మిల్లులకు తమ యొక్క ధాన్యాన్ని తరలించుకుని విక్రయించుకునే వెసులు బాటు ఉందన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఏడిదకోట శ్రీనివాస్, రెవిన్యూ, వ్యవసాయ, సివిల్ సప్లై, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగశాలల నాణ్యత, నిర్వహణపై చర్చ

విశాలాంధ్ర – నూజివీడు : నూజివీడు ఆర్‌జియుకేటీ అధికారులతో, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయోగశాల నాణ్యత, నిర్వహణ మెరుగు పరచడం, ప్రామాణీకరణను ప్రోత్సహించడం వంటి విషయాలపై చర్చించారు. సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ మాట్లాడుతూ ఐ ఎస్ ఓ 17025:2017 ప్రకారం ప్రయోగశాలల నాణ్యత, వాటి నిర్వహణ, అక్రిడిటేషన్, ఖచ్చితత్వం, విశ్వసనీయత మరియు ట్రేసబిలిటీ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లాబొరేటరీ గుర్తింపు స్కీమ్, దాని ప్రయోజనాలు , జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విషయాలు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్ జి యు కే టీ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించి, పరిశోధన పర్యావరణ వ్యవస్థను సుసంపన్నం చేయడానికి ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు ఆధార్ కార్డు తప్పనిసరి : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి– ఏలూరు : ప్రతి సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకువచ్చి వినతులు నమోదు చేయించుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ స్పష్టం చేశారు. ఇకనుండి సోమవారం లేదా సాధారణ రోజుల్లోనైనా జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. ఈ విధానం వల్ల ఫిర్యాదుదారులు తరచుగా ఎస్పీ కార్యాలయానికి రాకుండా ఆన్లైన్లోనే ఫిర్యాది వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు.

నర్సరీ రైతులకు వైద్య శిబిరం

విశాలాంధ్ర , కడియం : కడియం మండలం కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నర్సరీ అసోసియేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు , ఉప అధ్యక్షులు పెనుమాక కొండబాబు మాట్లాడుతూ అసోసియేషన్ నందు గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా బుధవారం నర్సరీ అసోసియేషన్ నందు రాజమహేంద్రవరం ప్రముఖ ప్రఖ్యాతిగాచిన డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వారిచే కంటి పరీక్షలు, శ్రీ సాయిరాం డెంటల్ హాస్పిటల్ ఇంప్లాంట్ సెంటర్ పరీక్షలు, డాక్టర్ మోహన్ డయాబెటిక్ సెంటర్ వారి బీపీ మరియు షుగర్ పరీక్షలు, స్మార్ట్ ఎమర్జెన్సీ మల్టీస్ స్పెషలిస్ట్ హాస్పిటల్ జనరల్ సమస్యలను, పల్స్ హాస్పిటల్స్ ఈసీజీ సంబంధిత సమస్యలను రైతులకు ఉచితంగా పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గాధ నాగేశ్వరావు, రావిపాటి రామకృష్ణ, గరగా నాగేశ్వరావు, తాడల నాగేశ్వరావు, పిల్లా శ్రీనివాస్, అడ్డగర్ల రమేష్, నర్సరీ పెద్దలు మార్గాని సత్యనారాయణ, తిరుమలశెట్టి భాస్కరరావు, పాఠంశెట్టి రాంబాబు, బోర్సు వెంకటేశ్వరరావు, మల్లు శివనరాయణ, దాసరి శ్రీనివాస్, వరగోగుల రుద్రయ్య, కుప్పాల దుర్గారావు, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పటల్ నుండి డాక్టర్ ఎస్ విజయ, స్మార్ట్ హాస్పటల్ నుండి డాక్టర్ గౌతమ్, క్రిటికల్ కేర్ డాక్టర్ సజీవ్ రాజ్, పల్స్ హాస్పటల్ నుండి డాక్టర్ కె లక్ష్మణ్, శ్రీ సాయిరాం డెంటల్ హాస్పటల్ నుండి డాక్టర్ స్రవంతి, డాఊ ప్రజ్ఞ, మోహన్, డయాబెటిస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ భూపతి

విశాలాంధ్ర - నిడదవోలు : ఎమ్మెల్యే కందుల దుర్గేష్ సహకారంతో నిడదవోలు ప్రజలు కలలు గన్న పట్టణ అభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. ఉమ్మడి పార్టీల నాయకులతో కలిసి మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ కమిషనర్ టి కృష్ణవేణి స్థానిక గణపతి సెంటర్లో రుడా నిధులు రూ 67 లక్షలతో చేపట్టిన ఐ లవ్ నిడదవోలు పార్కుఅభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు, పరుపు గడ్డి, స్టాట్యూ నిర్మాణ పనులను పరిశీలించి, నిడదవోలుకు చెంతనే ఉన్న అభివృద్ధి చెందిన పట్టణాలను చూసి నిడదవోలు ను ఆ విధంగా అభివృద్ధి చేయాలని కలలు గానే వాడినని నిడదవోలు పార్కు నిర్మాణంతో కొంతమేర ఆ కోరిక నెరవేరిందన్నారు. స్టేడియం నిర్మాణం, మాలకోడు అభివృద్ధి తో పాటుగా త్వరలోనే నిడదవోలులో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయన వెంట డిఈ సత్యనారాయణ, కౌన్సిలర్లు కారింకి నాగేశ్వర రావు, షకీరా బేగం జనసేన నాయకులు మద్దిపాటి ఫణింద్ర, గంగాధర్,పవన్, అడ్డాల సాయి లక్ష్మణ్ (నాని), బాలు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులతో పనులు నిర్వహిస్తే కఠిన చర్యలు

– అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లలిత కుమారి

విశాలాంధ్ర - రాజానగరం : బాల కార్మికులతో పనులు నిర్వ హిస్తే కఠిన చర్యలు తప్పవని రాజ మహేంద్రవరం సర్కిల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.లలిత కుమారి హెచ్చరించారు. మండల కేంద్ర మైన రాజానగరంలో పలు దుకాణాలను,మెకానిక్ షెడ్లను ఆకస్మికంగా బుధ వారం తనిఖీ చేశారు.దీనిలో భాగంగా దుకాణదారులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరమని చెప్పారు.18 ఏళ్లలోపు ఉన్న బాల, బాలికలను పనిలో పెట్ట కుంటే ప్రభుత్వ ఆదేశాలు మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారులను బడిలోకి పంపించాలని, బడి ఈడు పిల్లలను పనులకు పంప వద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఎం.విజయ్ కుమార్, ఎండి అలి,క్రాఫ్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి. రాజ్ కుమార్, డి.ఎల్. ఎస్.ఏ జూనియర్ అసిస్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

గైటట్ ఫార్మసీలో ఉచిత ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిరోజు వ్యాయామంతో ఆరోగ్యం సంరక్షించుకోవాలని డెల్టా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె.రాజీవ్ కన్నన్ అన్నారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గైటట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల నందు వికాస ఫార్మసీ కళాశాల మరియు గైటట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన డెల్టా హాస్పిటల్ వైద్యులు నేతృత్వంలో బుదవారం జరిగిన ఉచిత వైద్య శిబిరంలో కళాశాలకి చెందిన అధ్యాపకు లు,సిబ్బంది,విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.దీనిలో భాగంగా మధుమేహ,రక్తపోటు, ఈసీజీ, బిఎంఐ వంటి పరీక్షలు 70 మంది పాల్గొన్నారు. అలాగే పలువురికి వైద్యులు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో షేక్ మీరా పాల్గొన్నారు.

ఉన్నతాధికారులతో మల్లాడి కృష్ణారావు సమీక్ష

విశాలాంధ్ర - యానాం : యానాంలో సిఎస్ఆర్‌లో ముదు అభివృద్ధి పనులకు సంబంధించి 2 కోట్ల 16 లక్షల 50వేల రూపాయలుకు అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఎక్స్పెండిచర్ శాంక్షన్ జీవో విడుదల చేసిన పుదుచ్చేరి ప్రభుత్వం. వీటిలో 58 లక్షలతో ఫెర్రి రోడ్‌లోని మత్స్యకారుల వేలంపాట ప్రాంతంలో ప్లాట్ పామ్ షెడ్డు నిర్మాణం, 78 లక్షల 50 వేలతో మెట్టకూరు ఫిషర్మెన్ పేటలో మత్స్యకారులు నావల కట్టుకునేందుకు ప్లాట్ఫారం నిర్మాణం, 80 లక్షలతో ఫరంపేట గోదావరి నుండి దొమ్మేటి పేట గోదావరి ముఖద్వారం వరకు డిస్టెటింగ్ నావిగేషన్ ఛానల్ ఏర్పాటుకు సన్నాహాలు. ఈ జీవోకు సంబంధించి యానాం అధికారులతో ఫోన్లో మాట్లాడిన పుదుచ్చేరి అధికారులు, ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు. జనవరి 31వ తేదీలోగా ఈ పనులు పూర్తి చేస్తామని ఇప్పటికే ఓఎన్జీసీ అధికారులకు నివేదిక సమర్పించిన ప్రభుత్వం ఈ నేపథ్యంలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేయాలని పుదుచ్చేరి ప్రజా పనులశాఖ అధికారుల ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విధుల్లోకి తీసుకోవలసిన సిబ్బంది, రెగ్యులర్ చేయవలసిన సిబ్బంది తదితర మిగిలిన పెండింగ్ అంశాలను మల్లాడి కృష్ణారావు చర్చించారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పెరవలి : సైబర్ నేరస్తుల పట్ల ప్రజలందరూ అప్రమత్తతో ఉండాలని నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ పివిజి తిలక్ అన్నారు. బుధవారం పెరవలి దీపిక కళ్యాణమండపంలో పెరవలి పోలీస్ ఆధ్వర్యంలో జరిగిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడుతూ హేకర్స్ పట్ల వెబ్ హ్యాకింగ్, పోర్నోగ్రఫీ, సైబర్ టాకింగ్, వైరస్ అటాక్స్, వంటి వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఆన్లైన్ జాబ్ ఫ్రాడ్స్, చీటింగ్, థర్డ్ పార్టీ కాల్స్, ఓఎల్ఎక్స్ నేరాలు, ఏపీకే ఫ్రాడ్స్, టాస్క్ బేస్డ్ ఫ్రాడ్స్, ఫేక్ ఎస్ఎంఎస్, ల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఏ చిన్న అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయాలని ఆయన కోరారు. చాలామంది సైబర్ నేరగాళ్లు స్కూల్ అడ్మిషన్లు, జాబులు అంటూ కాల్ చేస్తారని ఆన్లైన్ లో అరెస్టులు చేస్తామని భయపెడతారని ఇన్ కమ్ టాక్స్, కస్టమ్స్, సిబిఐ, అంటూ ఫోన్ చేస్తారని అటువంటివి వచ్చినప్పుడు వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ కి కానీ స్థానిక పోలీసు వారిని గాని సంప్రదించాలన్నారు. ఆన్లైన్లో అరెస్టులనేవి జరగవని ఇది ప్రతి ఒక్కరు గమనించాలి అన్నారు. గిఫ్ట్ మనీ గెల్చుకున్నారని ఆన్లైన్ ఇన్సూరెన్స్ అంటూ మీకు ఫోన్లు వస్తాయని ఓటీపీలు చెప్పమన్నా అసలు చెప్పకూడదు అన్నారు. పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ను దగ్గర ఉంచుకోవాలని ఎటువంటి అనుమానస్పద కాల్స్ వచ్చిన లిఫ్ట్ చేయవద్దని ఏ విధమైన సాయం కావాల్సిన తాము ఎల్లవేళల అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల బ్యాంకుల సిబ్బంది, పెరవలి పోలీస్ స్టేషన్ సిబ్బంది, పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, వ్యాపారస్తులు, మహిళా పోలీస్ ఉద్యోగినిలు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కాపు వనసమారాధన

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు కాపు కళ్యా ణ మండపంలో బుధవారం జరి గిన తెలగా అభ్యు దయ. సంఘం కాపు వనసమారాధనకు జిల్లా నలు మూలల నుండి వివిధ ప్రాంతాలకు చెందిన కాపులు పోటెత్తారు. కాపు వన సమారాధనకు భారీగా కాపులు తరలి రావడంతో కల్యాణ మండపం పరిసరాలు, ప్రాంగణం కిక్కిరిసిపోయింది. టిడిపి యువ నాయకుడు మెట్ల రమణ బాబు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేయటంతో భారీగా తరలివచ్చిన కాపులకు భోజన వసతులు లోటు లేకుండా ఎక్కడి కక్కడ ఏర్పాట్లు చేశారు. 12 కౌంటర్లలో జరిగిన భోజన సరఫరా వడ్డన జన రద్దీనీ తట్టుకుని సందర్శకులు అభిమానం చూరగొంది. అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు (సోంబాబు), బీవీసీ విద్యా సంస్థల చైర్మన్ బోనం కనకయ్య, పారిశ్రామిలవేత్త సందేపు బాలాజీ, బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్, కల్వకొలను తాతాజీ, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్, గుని శెట్టి చినబాబు. పంచాయతీ రాజ్ డీఇఇ అన్యం రాంబాబు, చిక్కాల గణేష్, గంధం పళ్లంరాజు, రవణం వేణు, అల్లాడ రమణ, జంగా అబ్బాయి, వెంకన్న, అల్లడ శరత్ బాబు, నల్లా చిట్టి బాబు, నల్లా స్వామి, నల్లా చిన్న, నల్లా విష్ణు మూర్తి, దున్నాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో జ్ఞాన సంపద

విశాలాంధ్ర - గోపాలపురం: పుస్తక పఠనం ద్వారా వ్యక్తి జ్ఞాన సంపదను పెంపొందిస్తుందని ఎస్సై కే. సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం గోపాలపురం శాఖ గ్రంథాలయం 57వ వార్షికోత్సవ ముగింపు సమావేశం గ్రంథపాలకుడు వెజ్జు సత్యనారాయణ అధ్యక్షతన ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో జరిగింది. వారం రోజులు పాటు నిర్వహించిన వివిధ పోటీలలో స్థానిక శార్వాణి స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కొవ్వూరు పాడు హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రైజ్ మనీ రూ 10,000 ఇచ్చిన దాత మద్దిపాటి గంగరాజు ఏర్పాటుచేసిన బహుమతులను ఎస్ఐ కే. సతీష్ కుమార్, దాత మద్దిపాటి గంగరాజు, తెదేపా సీనియర్ నాయకులు కొర్లపాటి రాము, జేష్ఠ శ్రీనివాసరావు, ఎస్ కే సికిందర్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మేధస్సును పెంపొందించుకొని భావిభారత పౌరులుగా తీర్చిదిద్ద బడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ కోడే శోభనాద్రి, ఎం కామేశ్వరి, భూదేవి , ఉపాధ్యాయులు శాంతారావు, సిఆర్పి నాగరాజు, పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకులకు సన్నాహాలు

విశాలాంధ్ర - రాజానగరం : మండల కేంద్రమైన రాజానగరంలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 98వ షష్టి వేడుకలకు ఆలయ కమిటీ సన్నాహాలు చేపట్టా రు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ రాట వేసి బుధవారం ఉదయం ముహూర్తం ప్రారంభిం చారు. దీనిలో భాగంగా డిసెంబర్ నెల 7వ తేదీ నుండి 11 వ తేదీ వరకు షష్టి వేడు కలు నిర్వహించేందుకు అన్ని సన్నాహాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆల య కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షులు మండవిల్లి వెంకన్నబాబు, ఆర్యవైశ్యసంఘం గ్రామ అధ్యక్షులు సము ద్రాల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు గ్రంధినానబ్బులు, కంకటాల సత్యనారా యణ (సత్తి పండు), నాయకులు బొడ్డు ప్రసాద్,సాన ప్రభాకర్, మండే నర సింహ మూర్తి(అబ్బు),గ్రంధి సత్తిబాబు, పాలూరి ఏడుకొండలు,కంకటాల రామకృష్ణ, కంకటాల మహేష్, పచ్చిపులుసు గోవింద్,గిరి,బలభద్ర ప్రసాదు పాల్గొన్నారు.